RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG
మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 శనివారం 2 నవంబర్ 2024

Digital Edition

## నవంబర్ 3 నుంచి వయనాడ్ లో

# ప్రియాంకా గాంధీ ప్రచారం

మన సాక్షి గొంతుక డెస్క్ నవంబర్ 3వ తేదీ నుంచి ప్రియాంకా గాంధీ వయనాడ్ ఉపఎన్నిక ప్రచారంలో తిరిగి పాల్గొననున్నారు. నియోజవకర్గంలో ఆమె పబ్లిక్, కార్నర్ మీటింగ్లను నిర్వహించనున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ప్రియాంకా గాంధీ వద్రా .. వయనాడ్ లోక్సభ స్థానం నుంచి ఉప ఎన్నికల్లో పోటీపడుతున్న విషయం తెలిసిందే. నవంబర్ 3వ తేదీ నుంచి ఆమె ఆ ఎన్నికల ప్రచారంలో తిరిగి పాల్గొననున్నారు. నియోజవకర్గంలో ఆమె పబ్లిక్, కార్నర్ మీటింగ్లను నిర్వహించనున్నారు. లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొనున్నారు. 3వ తేదీన 11 గంటలకు మనంతవాది గాంధీ పార్క్ వద్ద రాహుల్, ప్రియాంకాలు పబ్లిక్ మీటింగ్లో ప్రసంగించనున్నారు. ఆ తర్వాత మూడు చోట్ల ప్రియాంకా కార్నర్ మీటింగ్లు నిర్వహిస్తున్నంది. అరీకోడ్లో రాహుల్ మరో మీటింగ్ నిర్వహించనున్నారు. నవంబర్ 4వ తేదీన కాల్పెట్టా, సుల్తాన్ బాథరే నియోజకవర్గాల్లో ప్రియాంకా కార్నర్ మీటింగ్లు నిర్వహించనున్నారు. 5,6, 7 తేదీలకు చెందిన ప్రచార షెడ్యూల్ను ఇంకా ప్రకటించలేదు.



## త్వరలో తెలంగాణకు

## కొత్త ముఖ్యమంత్రి వస్తాడు

**బీజేపీ శాసనసభా పక్షనేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



మన సాక్షి గొంతుక డెస్క్ త్వరలో తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి వస్తాదని బీజేపీ శాసనసభా పక్షనేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడు నెలల నుంచి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ ఇవ్వలేదన్నారు. కేరళ వెళ్లినా కూడా రేవంత్ రెడ్డికి ప్రియాంక గాంధీ అపాయింట్మెంట్ ఇవ్వలేదని గుర్తు చేశారు. అక్కడ దూరం నుంచి చూసి వచ్చాడు తప్పా కలువలేదన్నారు.మూసీ ప్రాజెక్టు వ్యయంను మూడు రెట్లు పెంచిన తరువాత అవినీతి ఉందని బైట పడింది.. అందుకోసమే ప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏకపక్ష ధోరణిని సీనియర్ మంత్రులు ఒప్పుకోవడం లేదని, జూన్ నుంచి డిసెంబర్ లోపు తెలంగాణలో కొత్త ముఖ్యమంత్రి రావడం ఖాయమన్నారు. తాను రీసెర్చ్ చేస్తేనే మాట్లాడుతానని స్పష్టం చేశారు. మహేశ్వర్ రెడ్డి కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.

# రైల్వేలో మారిన రూల్స్..





మన సాక్షి గొంతుక డెస్క్ భారతీయ రైల్వే రిజర్వేషన్లకు సంబంధించి కొత్త నిబంధనలను అమలులోకి తీసుకొచ్చింది. నుంచి కొత్త రూల్స్ అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటివరకు రైలు ప్రయాణం తేదీకి 120 రోజుల ముందు టికెట్ను బుక్ చేసుకునే అవకాశం ఉండగా.. (1 నవంబర్ 2024) నుంచి ఈ విధానంలో మార్పులు చేసింది. 120 రోజులు ఉన్న గడువును 60 రోజులకు..రిజర్వేషన్ రైలు టికెట్ల బుకింగ్ విషయంలో భారతీయ రైల్వే తీసుకొచ్చిన కొత్త నిబంధన నవంబర్ 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బంది లేదు. కేవలం నవంబర్1 నుంచి టికెట్లు బుక్ చేసుకునేవారికి మాత్రమే కొత్త నిబంధన వర్తిస్తుంది. నవంబర్1 నుంచి ప్రయాణ తేదీకి 60 రోజుల ముందు మాత్రమే రిజర్వేషన్ టికెట్ను బుక్ చేసుకోగలరు. ఎవరైనా రైలు ప్రయాణాన్ని ప్లాన్ చేసేటప్పుడు ఈ విషయాన్ని గుర్తించుకోవల్సి ఉంటుంది. ఇప్పటికే బుక్ చేసుకున్న టికెట్లపై ఈ మార్పు ఎలాంటి ప్రభావం చూపదు. నవంబర్ 1 తర్వాత చేసే బుకింగ్లకు మాత్రమే కొత్త నిబంధన వర్తిస్తుంది. సీట్ల కేటాయింపును మెరుగుపరచడంతో పాటు, భారతీయ రైల్వేలో ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపర్చడానికి కొత్త విధానం తోడ్పడుతుందని భారతీయ రైల్వే తెలిపింది.

## రూ.13 కోట్ల విలువైన

# డ్రగ్స్ పట్టివేత..

మన సాక్షి గొంతుక డెస్క్ శంషాబాద్ ఎయిర్పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. దాదాపు 13 కోట్ల రూపాయల విలువైన హైడ్రోపోనిక్ గంజాయిని డీఆర్ఏ అధికారులు పట్టుకున్నారు. బ్యాంక్ నుంచి హైదరాబాద్కు వచ్చిన ఓ వ్యక్తి వద్ద భారీ మొత్తంలో గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.రాజీవగాంధీ అంతర్జాతీ విమానాశ్రయంలో (శంషాబాద్ ఎయిర్పోర్టు) భారీగా డ్రగ్స్ పట్టుబడింది. దాదాపు 13 కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ను డీఆర్ఏ అధికారులు పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి తీసుకువస్తున్న హైడ్రోపోనిక్ గంజాయి ఎయిర్పోర్టు అధికారులకు చిక్కింది. బ్యాంకాక్ నుంచి వస్తున్న ఓ ప్రయాణికుడికి చెందిన లగేజ్ను తనిఖీ చేశారు. అయితే వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేసిన అధికారులు లగేజ్ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలోనే భారీగా డ్రగ్స్ బయటపడింది.అయితే సదరు వ్యక్తి గంజాయిని తరలిస్తున్న విధానాన్ని చూసి అధికారులు కూడా షాక్కు గురయ్యారు. తినే పదార్థం కేలోర్స్లో హైడ్రోపోనిక్ గంజాయిని తరలించేందుకు యత్నించాడు ఆ వ్యక్తి. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎయిర్పోర్టు అధికారులు కెలోక్స్ ప్యాకెట్లు హైడ్రోపోనిక్ గంజాయి తీసుకువస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. దాదాపు 13 ప్యాకెట్లలో హైడ్రోపోనిక్ గంజాయి రవాణా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అత్యంత విలువైన ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయిని విమానాశ్రయం సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై 1985 ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ఏం ఉద్ధరించారని పాదయాత్ర

మన సాక్షి గొంతుక డెస్క్ పార్టీ కార్యకర్తల ఆకాంక్షలమేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ ప్రకటించారు. అయితే కేటీఆర్ పాదయాత్ర వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆయనపై విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా మండిపడ్డారు బండి సంజయ్. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తా అనడానికి సిగ్గు ఉండాలన్నారు. ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తా అంటున్నవ్ కేటీఆర్ అని ప్రశ్నించారు. "మేం పాదయాత్ర చేస్తే దాడులు చేశారు. ముందు కేసీఆర్ను ఫామ్ హౌస్ నుంచి బయటకు రమ్మను. తాగి, తింటూ కేసీఆర్ ఎంజాయ్ చేస్తున్నాడు. నాయకుడు లేని నావ బీఆర్ఎస్. కేటీఆర్ను జనం చీధరించుకుంటున్నారు" అంటూ వ్యాఖ్యలు చేశారు.ఆరు గ్యారంటీలను అమలు చేశామని పాదయాత్ర చేసే దమ్ము కాంగ్రెస్కు ఉందా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఉందో లేదో తెల్వదని. బోనస్ ఇస్తారో లేదో చెప్పరని మండిపడ్డారు. 29 జీవోను రద్దు చేయకపోతే ఊరుకోమని హెచ్చరించారు. ఏడాది పాలనలో ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం రద్దు చేస్తున్నారన్నారు. దీపావళికి ఏవో బాంబులన్నారని.. ఇప్పుడు సైలెంట్ అయ్యారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే.. స్కాములన్నీ ఏమయ్యాయో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.



## అధికారుల్లో ఇంకా పాత వాసన బానే ఉంది

మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు ధన్యవాదాలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా గ్యాస్ పొయ్యి వెలిగించాలి అంటే మహిళలు భయపడేవారని పేర్కొన్నారు. గతంలో గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు.. అప్పటిలో మహిళల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు దీపం పథకం ప్రవేశపెట్టారని అనిత అన్నారు.

**కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామ పంచాయతీ రాగ్యా తాండాకు చెందిన పదవ తరగతి చదువుతున్న చిన్నారి పల్లవి**

# కబడ్డీలో జిల్లా స్థాయికి ఎంపికైంది.

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో ఈ సందర్భంగా పల్లవి కుటుంబానికి, గురువులకు మరియు గ్రామ సర్కారు కు అభినందనలు తెలియజేస్తున్నారు. పల్లవి సాధన మరియు పట్టుదలతో ఈ ఘనత సాధించింది. ఆమె భవిష్యత్తులో మరింత విజయాలను సాధించడానికి ప్రోత్సాహం అవసరం. గ్రామంలో ఆమెకు ఎంతో మంది మద్దతుగా నిలబడుతున్నారు, ఈ విజయానికి ఆమె కృషి ఎంతో ప్రాముఖ్యం ఉంది.




# గడిగే వారి ఇంట్లో ఘనంగా దీపావళి జరుపుకున్నచిన్నారులు



మన సాక్షి గొంతుక, షాద్ నగర్

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని నాగర్కుంట గ్రామంలో క్రీస్తు శేషులు కవి గడిగే భీమయ్య గౌడ్ కుటుంబం దీపావళి పర్వదినం సందర్భంగా ఘనంగా జరుపుకున్నారు. గడిగే వారి ఇంటిలో జరిగిన ఈ వేడుకలో చిన్నారి గడిగే అనుష ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దలు చిన్నపిల్లలకు దీపావళి గురించి మాట్లాడి, ఈ పండుగ యొక్క ప్రత్యేకతలను వివరించారు. దీపావళి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, చిన్నారులు అందరికీ ఇష్టమైన పండుగ మిఠాయిలతో గడిపారు. ఈ విధంగా, గ్రామంలో దీపావళి పండుగ ఆనందాన్ని కలిగించింది.



# తాటిపల్లి గురుకుల పాఠశాలలో లక్ష్మి పూజలి నరకాసుర వద నాటకం ప్రదర్శించిన విద్యార్థులు

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి



మల్యాల మండలంలోని తాటిపల్లి గురుకుల పాఠశాలలో దీపావళి పర్వ దినాన్ని పురస్కరించుకుని విద్యార్థులు లక్ష్మి పూజ కార్యక్రమాన్ని దీపావళి రోజు నిర్వహించారు. అనంతరం ఎనిమిదవ తరగతి విద్యార్థులచే నరకాసుర వద నాటకాన్ని, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి దీపావళి పండగను జరుపుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మానస తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఇంటర్ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడను..

# రేవంత్ రెడ్డికి శ్రీనివాస్ గౌడ్ వార్నింగ్

మన సాక్షి గొంతుక / తెలంగాణ బ్యూరో



మహబూబ్ నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తాను భయపడనని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇవాళ(శుక్రవారం) బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసు నమోదైన వరద భాస్కర్ కుటుంబాన్ని తాము పలకరించడానికి వెళ్తే, భాస్కర్ తల్లి కన్నీరు పెట్టిందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తనను పోలీసులు చిత్రహింసలకు గురిచేశారని, వరద భాస్కర్ తమకు చెప్పి ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. వికలాంగుల ఇళ్లు కూల్చి వారిని రోడ్డుపై పడేశారని, ఇంకా చాలా ఇళ్లను కూలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి భయపెడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్‌లో సరైన వైద్యం అందడం లేదని, పేదలకు సరైన వైద్యం అందలేదని, మంచి హాస్పిటల్ నిర్మాణం కోసం కేసీఆర్ ప్రభుత్వంలోనే ఆదేశాలు ఇచ్చానని శ్రీనివాస్ గౌడ్ గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన హాస్పిటల్‌ను పూర్తి చేయడం ప్రస్తుతం ఎమ్మెల్యేకు సాధ్యం కాదని చెప్పారు. ఇంజినీరింగ్ కాలేజీలు కూడా తమ హయాంలోనే ఇక్కడికి తీసుకువచ్చామని గుర్తుచేశారు. అసత్య ప్రచారాలతో తాము కాంగ్రెస్ నేతలను ఎన్నికల్లో ఓడించలేక పోయామంటున్నారు. న్యాయం చేయమని అడిగితే అక్రమ కేసులు బనాయిస్తునాయని శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. ప్రజా వ్యతిరేక విధానాలపై రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, తమ నోరు మూయిస్తున్నారని ఫైర్ అయ్యారు. మంచి ప్రభుత్వం అంటే పేదల పక్షాన నిలబడాలని, కానీ ఇక్కడ చెరువులు, నాలాల పేర్లు చెప్పి ఇళ్లను కూల్చివేస్తున్నారని నిలదీశారు. కూలగొట్టిన ఇంటి స్థానంలో పేదలకు తిరిగి కొత్త ఇళ్లు కట్టివ్వాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లు ఇచ్చామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో మహబూబ్‌నగర్‌ను చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారని అన్నారు. తాను కేసులు పెడితే భయపడే రకం కాదని, సీఎం రేవంత్‌రెడ్డి ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శ్రీనివాస్ గౌడ్ కోరారూ

# సమగ్ర సర్వే ముందస్తు ప్రచారం లో పాల్గొన్న కలెక్టర్



మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కేంద్రంలో ముత్యంపేట గ్రామాల్లో జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.సత్య ప్రసాద్ పర్యటించారు. ఈ నెల 6 తేది నుండి ప్రారంభమయ్యే సమగ్ర కుటుంబ సర్వే ముందస్తు ప్రచారం లో భాగంగా ఇంటింటి ప్రచారాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్వే చేస్తున్న సమయం లో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్ , ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మనోజ్ కుమార్,ఎంపీడీవో స్వాతి,తహశీల్దారు మునిందర్, ఎంపీవో ప్రవీణ్,మరియు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, స్వప్న పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గోపి నాయక్ లారీ కాలిపోయింది – మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సామాన్యుల సంపదకు గండి పడుతోందన్నారు. బిజెపి సీనియర్ నాయకుడు మేడిగడ్డ మాజీ సర్పంచి గోపి నాయక్ లారీ ఈ రోజు జొన్నచొప్ప నింపుకొని మేడిగడ్డ గ్రామం నుండి వస్తున్న సమీపంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలింది, దీంతో లారీలో మంటలు చెలరేగాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను గమనించిన డ్రైవర్, లారీని వెంటనే ఊరు బయటకు తీసుకెళ్లాడు. అనంతరం ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించాడు. అయితే, మూడు గంటలు గడిచినప్పటికీ ఫైర్ ఇంజన్ రాకపోవడంతో, చొప్పలారీ అక్కడికక్కడే కాళీ బూడిదగా మారింది. ఈ ఘటనకు సంబంధించి, దశరథ్ నాయక్ మేడిగడ్డకు చేరుకొని గోపి నాయక్ ను పరామర్శించారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. లారీ ఓనర్ గోపి నాయక్ మాట్లాడుతూ, సకాలంలో ఫైర్ ఇంజన్ రాగా ఈ ప్రమాదం జరగబోదని ఆవేదన వ్యక్తం చేశారు. దశరథ్ నాయక్ ఫైర్ ఇంజన్ మూడు గంటలు గడిచినా రాకపోవడం బాధాకరమని చెప్పారు. వారు అన్నారు, "ఫైర్ స్టేషన్ ఆమనగల్ లో ఉంటే క్షణాల్లో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పి ఉండేదని." ఆయన ఈ సమయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గోపి నాయక్ లారీ కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్ గా మల్లిఖార్జున్ బాధ్యతల స్వీకరణ




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా మల్లిఖార్జున్ శుక్రవారం ఉదయం ఆయనకార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకుఆయనకు కార్యాలయ సిబ్బంది,వైద్య సిబ్బంది,అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి అభినందనలుతెలిపారు. అనంతరం ఆయన సంబంధితఅధికారులతో సమావేశం అయ్యారు. జిల్లాలో అందుతున్న వైద్య సేవలపైఆరా తీశారు.

# డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలు పెంచటంపైసంబరాలు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కల్వకుర్తి విద్యార్థులు

మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో





కల్వకుర్తి బిసి బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నిర్ణయంతో హాస్టళ్లు, గురుకులాలు మరియు ఇతర విద్యా సంస్థల్లో విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించటంపై సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులు ముఖ్యమంత్రి చిత్ర పటానికి కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ రాధిక మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మరియు బిసి గురుకులాల కార్యదర్శి సైదులు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సింధూజ, టీచర్లు శ్యామల, అస్ర బేగం, అనిత, మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్ గా మల్లిఖార్జున్ బాధ్యతల స్వీకరణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




జనగామ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా మల్లిఖార్జున్ శుక్రవారం ఉదయం ఆయనకార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకుఆయనకు కార్యాలయ సిబ్బంది,వైద్య సిబ్బంది,అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి అభినందనలుతెలిపారు. అనంతరం ఆయన సంబంధితఅధికారులతో సమావేశం అయ్యారు. జిల్లాలో అందుతున్న వైద్య సేవలపైఆరా తీశారు.

## ఘనంగా దీపావళి పండుగ జరుపుకున్న మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రంగా రెడ్డి జిల్లాలోని, తలకొండ పల్లి మండలం లోని జంగారెడ్డిపల్లి గ్రామంలో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించిన మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, గ్రామ ప్రజలు, బంధుమిత్రులతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పండుగ విశేషాలను వివరిస్తూ, శ్రీశైలం గౌడ్ చెప్పారు, "దీపావళి చీకటిని పారద్రోలి వెలుగులు తీసుకురావడమే కాకుండా, సంతోషం మరియు ఆనందం అందరికీ పంచే పండుగ. దీపావళిని కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలి.'ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమణి శ్రీశైలం గౌడ్ కూడా పండుగ విశేషాలను వివరించారు. గ్రామ ప్రజలు, యువతీ యువకులు, పిల్లలు మరియు పెద్దలందరూ ఈ వేడుకల్లో పాల్గొని దీపావళి పండుగను ఆనందభరితంగా జరుపుకున్నారు.

# హడావుడిగా ధాన్యం

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

20 రోజులుగా కొనుగోళ్లు లేక ఇబ్బంది పడుతున్న రైతులు
జిల్లా బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు దూలం కళ్యాణ్ గౌడ్
మన సాక్షి గొంతుక న్యూస్/కరీంనగర్:



రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట కొనడానికి ప్రభుత్వం అన్ని విధాల ఏర్పాట్లు సరిగా లేనందున రోడ్డు పైన పోసుకున్న వడ్లు వర్షానికి తడుస్తున్నాయని జిల్లా బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు దూలం కళ్యాణ్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్ నాయకులు హడావుడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను రిబ్బన్లు కటింగ్ చేసి ప్రారంభించి 20 రోజులైన వరి ధాన్యాన్ని కొనే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల పరిస్థితి రోలు పోయి రోకలికి చెప్పుకున్నట్లుంది. ఇప్పటికైనా వడ్లు కొనకపోతే రెండు రోజుల్లో బీజేపీ పక్షాన ధర్నాలు చేస్తాం అని హెచ్చరించారు.

## తిమ్మాపూర్ లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించిన మాజీ ఎంపిటిసి చింతకింది రాజేందర్ గౌడ్

మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డిని దీపావళి సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి చింతకింది రాజేందర్ గౌడ్, యువకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ, "భవిష్యత్తులో రాజకీయంగా మరింత అభివృద్ధి సాధించాలని" ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి ఆకాంక్షించారు. ఈ ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని, ప్రజలకు సేవ చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ రావు, నాగరాజు, శ్రీ నరసింహ, పి శ్రీనివాస్, జి నరసింహ, భాస్కర్ గౌడ్, శ్రీ వెంకటేష్, అరవింద, అనిల్, గోపి, ప్రకాష్, చందు, శరత్, గణేష్, రాజు, హరీష్, అరవింద్, నంద ప్రశాంత్, విష్ణు, హరీష్, లిక్కి, రాజు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత, అమ్మాయిలే లక్ష్యంగా డ్రగ్స్ ముఠా అరాచకాలు

శంషాబాద్ లో భారీగా డ్రగ్స్ పట్టివేత హ్యాష్ ఆయిల్ ముఠా అరెస్ట్
మన సాక్షి గొంతుక /రంగారెడ్డి బ్యూరో





డ్రగ్స్ అక్రమరవాణా, దాని ప్రభావం యువతపై పెరుగుతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇటీవల భారీగా డ్రగ్స్ పట్టుబడటం దానికి నిదర్శనం. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు యువకుల లగేజీలో డ్రగ్స్ అక్రమ రవాణా కోసం చాక్లెట్లలో హైడ్రోఫోలిక్ వీడ్ స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నించారు. వారి నుంచి 7.096 కిలోల హైడ్రోఫోలిక్ వీడ్ స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు. హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న ముఠా అరెస్టుఅలాగే, బాలానగర్ ప్రాంతంలో హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న ముఠాను ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. నిందితులు సుమన్, లాలు, విజయ్ కుమార్‌ల నుంచి సుమారు రూ. 13.50 లక్షల విలువైన 2.6 లీటర్ల హ్యాష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు.తగినంత తనిఖీలు అవసరంఇటువంటి ఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, విద్యార్థి సంఘాలు, హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. డ్రగ్స్ వ్యాప్తిని నివారించడానికి కేవలం పై పై తనిఖీలు కాకుండా మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలని, అనుమానం ఉన్న వాహనాలను నిరంతరం తనిఖీ చేయాలని సూచిస్తున్నారు.

## కేశంపేటలో ప్రారంభమైన "హౌజ్ లిస్టింగ్ సర్వే"



మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

ఈ నెల 6 నుండి 19 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే 'సమగ్ర కుటుంబ సర్వే'లో భాగంగా కేశంపేట మండలంలో హౌజ్ లిస్టింగ్ సర్వే ప్రారంభమైంది. ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి శుక్రవారం మండల కేంద్రంలో ఎన్యూమరేటర్లతో కలిసి ఇంటింటి గుర్తింపు సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓతో పాటు తహశీల్దార్ ఆజం అలీ, ఎంపీఓ కిష్టయ్య, ఏపిఎం భగవంత్, మరియు ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ జట్టుకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ గుర్రంపోడు :




ఎస్ జి ఎఫ్ అండర్ 19 ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు మండలంలోని పిట్టలగూడెం గ్రామానికి చెందిన మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారు. శుక్రవారం హాలియాలో జరిగిన ఎంపిక పోటీల్లో ప్రతిభ కనపరిచి నితిన్, వెంకటేష్, రాఖీ అనే విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 3న మహబూబ్ నగర్ లో జరగనున్న కబడ్డీ పోటీల్లో పాల్గొంటారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారుక్, పిఈటి శ్రీను అభినందించారు.

## మెస్ చార్జీల పెంపు హర్షనీయం: ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:



తెలంగాణలోని వివిధ సొసైటీల పరిధిలో గల గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంపు నిర్ణయం పట్ల తెలంగాణ మైనార్టీ గురుకుల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల జితేందర్ హర్షం వ్యక్తం చేశారు. తక్కువ మెస్ చార్జీలతో ఇంతకాలం ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఛార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా బాధితుడికి ప్రభుత్వ సహాయం



ఎన్ పి ఆర్ డి రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి సహకారంతో
బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం
మన సాక్షి గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో

కొందుర్గు మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బుయ్యని పద్మ అనారోగ్యంతో కొంతకాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెకు ఆర్థిక సహాయం అవసరమని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 16,500 చెక్కును మంజూరు చేశారు

ఈ చెక్కును శుక్రవారం నాడు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ప్రభుత్వ సహాయం అందించినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి మరియు సహకారాన్ని అందించిన ఆశన్నగారి భుజంగారెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంతక్రియలు అనంతరం ఆత్మబంధు కార్యక్రమం చేపట్టిన మన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం




నల్గొండ జిల్లా, నాగార్జున సాగర్ నియోజకవర్గం,,నేనున్నానంటూ భరోసానిస్తూ అండగా వుంటా అన్ని విధాలా ఆదుకుంటా అని అంత్యక్రియలు అనంతరం ఆత్మబంధు (భోజనాలు) పంపిస్తున్న నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్ర బుసిరెడ్డి పాండురంగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం లోని పలు మండలాల పరిధిలో గల గ్రామాల్లో నివసించే 1.చాపల అనసూర్య, అనుముల మండలం, ఇబ్రహీంపేట 1వ వార్డు రిఫరెన్స్ చాపల వెంకన్న 2.గోలి చిన్న రాములు, గుర్రంపోడు మండలం,మొసంగి గ్రామం రిఫరెన్స్ కొండలు 3.రాయించు సోమయ్య,త్రిపురారం మండలం,బాబుసాయిపేట గ్రామం రిఫరెన్స్ యల్లయ్య 4 గంధం బుచ్చయ్య,త్రిపురారం మండలం,అప్పలమ్మగూడెం గ్రామం రిఫరెన్స్ వెంకటేశ్వర్లు. పైన పేర్కొన్న వారు స్వర్గస్తులు అయ్యినారని మాకు తెలియగానే ఆ కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా గురువారం ఒక్కోక్క కుటుంబానికి 80 భోజనాలు చొప్పున పంపించడం జరిగింది. ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన ఆత్మబంధు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరడమైనది. బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది. దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది ఒక్క అన్నదానం మాత్రమే. భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు అహంబ్రహ్మాస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గౌరవ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ ఆత్మబంధు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామానుజా చార్యులు ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించి ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు కుందూరు జానా రెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం

నాగార్జున సాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, హాలియా మున్సిపాలిటీ జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ లో మాజీ హోమ్ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి రామానుజా చార్యులు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆయనకు నివాళులర్పించారు తదనంతరం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో కబడ్డీ క్రీడలు ప్రారంభించడం జరిగింది.

